# ఆంధ్ర వార్తాపత్రికలు.

మన దేశమున మనరాజులు రాజ్యపాలనము చేయుచుండిన సమయమున వార్తాపత్రికలుండి యుండెననుటకు నిదర్శన మెచ్చటనుఁ గానరాదు. కాని యారాజులు చారుల మూలకముగా సమస్త దేశవార్తలను సంగ్రహించుచుండిరనుటకును, వార్తాసంగ్రహణము రాజులకొక ముఖ్యకర్తవ్య కర్మగా స్వీకరింపఁబడి యుండెననుటకును, భారతాది గ్రంథములలో నాధారములు గానవచ్చుచున్నవి.

ఆ. వె. వార్తయందు జగము వర్తిల్లుచున్నది
యదియులేనినాఁడ యఖిలజనులు
నంధకారమగ్న లగుదురు గావున
వార్తనిర్వహింపవలయుఁబతికి. (భారతము.)

గాజులకును బ్రజలకును ముఖ్యావశ్యకములగు వార్తాపత్రికలు ముద్రణాయంత్ర నిర్మాణమునకుఁ దరువాతఁ బాశ్చాత్య దేశములలోను, ఆంగ్లేయులు తమ ప్రభుత్వమును స్థాపించినపిమ్మట మన దేశమునను, బ్రచారమునకు వచ్చినవి. చారులవార్తలవలె నీవార్తాపత్రిక లొకరాజులకు మాత్రమే కాక ప్రజలందఱికిని గూడ నుపయోగకరములై యీకాలమున నవి లేని దేశ మొక దేశముగాఁ గాని, యచ్చటి ప్రజలొక్క మనుష్యులుగాఁ గాని భావింపఁ బడనంతటి ముఖ్యావశ్యకతను గాంచినవి. వార్తాపత్రికలకు మూలస్థానమైన పాశ్చాత్య దేశమున నెంతటి బీదలైనను, ఎంతటి విద్యావిహీనులైనను, బత్రికలవలని లాభమును బొందని స్త్రీపురుషులు వెదకిచూచిన మందునకుఁగూడ దొరకుట దుర్లభము. కావుననే యచ్చట పత్రికలు వేలకొలఁది, లక్షలకొలఁదిఁ, జందాదారులను గలిగి, జయప్రదముగ జరుగుచున్నవి. పత్రికా నిర్వహణమునకుఁ గావలసిన ధనము దొరకదను భీతి లేశమాత్రమును లేక క్రొత్తక్రొత్త నామములతోను క్రొత్తక్రొత్త రూపములతోను, బత్రిక లొకటిరెండు ప్రతిదినమునను వెలువడుటయు, జనుల ప్రోత్సాహమునుబట్టి యవి యంతరాయభయములేక వర్ధిల్లుచుండుటయు నచ్చటి పట్టణములలో నొక వింతకాదు. ఇట్లు విరివిగా దేశమున మూలమూలను వ్యాపించి, తమ ప్రభావమును వెదఁజల్లి, జనులను మోహపరవశులనుజేసి, తమపేరనే కాగితము వెలికివచ్చినను, దానికి విలువకలిగి, యమ్ముడుపోవునట్లు చేయుచున్న యచ్చటి పత్రికలలో నేమి మహిమ యుండవచ్చును? కాగితమా, ముద్రణమా, లేక సంపాదకులా ఆ మహిమకుఁ గారకులు? కొంతవఱకుఁ బై నుడివిన కారణములు ముఖ్యములైనవె, కాని వానికిఁ దోడు దేశభక్తియు, భాషాభిమానమును గల మహాపురుషులు, తమ దేశీయుల యభ్యున్నతికొఱకు వివిధ విషయములను గుఱించి, తేటమాటలతో రసములు చిప్పిలవ్రాయు వ్యాసములుండుటవలనఁ బత్రికల కొక శోభ కలిగి, జనుల నాకర్షించుచుండును. ప్రధానులు, న్యాయాధీశులు, సేనాధిపతులు, న్యాయవాదులు, కళాప్రవీణులు, శిల్పులు, కవులు, గాయకులు, తత్వశాస్త్రజ్ఞులు, రసాయన శాస్త్రజ్ఞులు విదూషకులు వాణిజ్య నిపుణులు, చరిత్రకారులు, పరిశ్రమకర్తలు, ధార్మిక పురుషులు మొదలగువారిలో ననుభవపూర్ణులైనవారు తమకుఁ గలిగియున్న యనుభవాంశములను, దమ కెంత యవకాశము లేకున్నను నిద్రను మాని యైనను ఆహారమును వదలి యైనను, బత్రికల మూల

---

మహామ్మదీయమహాయుగము:—(Mahommadan Period) ర్పు 100 ల వెలగల యింగ్లీషు పుస్తకములలోని యనేక విషయములిందుగలవు. చక్కని పటములు 30 గలవు. వెల 1-8-0. చందాదారులకు 1-2-0. మేనేజరు, విజ్ఞానచంద్రిక, చింతాద్రిపేట, మద్రాసు.

కముగా వెల్లడిచేయువఱకు వారికి మనస్సంత తృప్తి కలిగి యుండదు. పత్రికలయెడ సంపూర్ణాభిమానము ప్రజలకుఁ గలుగవలయు ననియు, వానినిఁ జదివి, వారు లాభములను బొందవలయునను నపేక్షతో మహాపురుషులు వ్రాయు గంభీర భావనలు గల లేఖలకుఁ దోడు, సంపాదకులు వివిధ వార్తావళినిఁ జేర్చి పండితపామర మనోరంజకముగఁ జేయుచున్నప్పుడు, వాని నాదరింపని జనుఁడెవ్వఁడుండవచ్చును? కావుననే యచ్చటఁ జెత్త నూడ్చువాఁడుకూడ డబ్బు నొక లక్ష్యపెట్టక, పత్రికనుగొని, చదువునంతటి యభిరుచి గలిగినది. స్వాభావికముగా దేశభాషాభిమానముఁ గలిగి, పత్రికలఁ గొనియుఁ, దమప్రకటనలకు డబ్బు నిచ్చియుఁ, పలువిధములఁ బ్రజలు దమకుఁ బ్రోత్సాహ మొసఁగుచుందురు. కావునఁ బత్రికాధిపతులు వారిని రంజింపఁజేయ లక్షోపలక్షలుగ ధనమును వ్రయపరచి వింతలు, వినోదములు, హాస్యములు, క్రీడలు, చరిత్రలు మొదలగు ననేకాంశములతోను, జిత్రవిచిత్ర పటములతోను, బృథ్వీసమస్త భాగములలోను, జరుగు వివిధవార్తల నెప్పటికప్పుడే తెలియఁబరచు తంత్రీవార్తలతోను, వాణిజ్య పరిశ్రామిక ధార్మికాది వివిధవిషయ సంపత్తితోఁ గూడి, జ్ఞానక్షుధాతురు లగువారికి వారుకోరిన యమృతాన్నము నొసఁగి, సంతృప్తిపరచు పత్రికలను సుందరాక్షరములతోను, సుపత్రములతోను అలంకరించి, విద్యుద్యంత్రసామగ్రిచే నున్నతముఁ బర్వతోపమానము లైయున్న యంత్రశాలలనుండి వెడలించు టేమి యబ్బురము! ప్రజలనుండి పత్రికలును, బత్రికలనుండి ప్రజలును బరస్పర సహాయములను బొందుచుఁ, బాశ్చాత్య దేశములెల్లను, విద్యానీతి బలధన సంపన్నములై, యొకటినిమించి యొకటి వృద్ధిమార్గమునుబట్టి పోవుచున్నవి.

అట్టి పాశ్చాత్యులలో నాగరికాగ్రగణ్యులని పేరు వాసినిగాంచిన యాంగ్లేయులు, భాగ్యవశమున మన పాలకు లగుట తటస్థించుటవలన, వారి నాగరికతనంటి యీ పత్రికాకళయు, మన భారతభూమిలోను బ్రవేశమును గాంచఁగలిగినది. వంగదేశములోఁ గ్రైస్తవమతప్రచారమును జేయుచుండిన బాప్టిస్టుమిషన్ వారు వంగభాష అక్షరములఁ బోఁత పోసి, ఆయక్షరమును గూర్చువిధమును మనవారికి నేర్పి, సిరాంపూరులో వంగభాషాపత్రికను నొక్కటిని 1818-వ సంవత్సరమునఁ బ్రచురింపఁ దొడఁగిరి. ఈదేశమున వెలువడిన భాషా వార్తాపత్రికలలో నదియె మొట్టమొదటిది. వంగదేశమునకు ముఖ్యపట్టణముగా నుండిన కలకత్తా నగరమును మనప్రభువులు, తమ సార్వభౌమిక ప్రభుత్వమునకు రాజధానినిగాఁ జేసికొనుటవలన, వారి సాంగత్యాతిశయమునుబట్టి, వంగదేశీయులు, తమ వేషభాషలను సవరించుకొని, వార్తాపత్రికలమూలకముగాఁ దమ దేశము నుద్ధరింప సమకట్టిరి. వారిలోఁ బ్రప్రథముఁడు శ్రీ రామమోహనరాయిగారు. తరువాత నీశ్వరచంద్ర విద్యాసాగరులు. మైకేల మధుసూదన దత్త మొదలగు భాషా దేశాభిమానులును, విద్యాగుణభూషణులు నగువారు పత్రికలకు వివిధోపయోగతరములగు విషయములనుగురించి లేఖలను వ్రాయుచు, వాని వ్యాప్తికిఁ దోడ్పడుటవలనను, వంగదేశప్రజలు పత్రికలపై యభిమానముంచి యాదరించుటవలనను, నేఁడు వంగదేశమున వంగవాసి, సంజీవిని మొదలగు పత్రిక లనేకము లుద్భవించి, దేశమంతట నావరించి, యంతటఁ దానమై యవిచ్ఛిన్నముగ ప్రబలుచున్న మాఢ్య దేవతను మూలకుఁద్రొక్కి, జ్ఞానసూర్యుని వెలుతురును బ్రసరింపఁజేయుచున్నవి. ప్రవాసకులలోఁ జేరిన శ్రీయుత

జీవశాస్త్రము:—(Biology) విలేజిస్కూళ్ల కరికులం ప్రకారము ఆచంట లక్ష్మీపతి, బి. ఎ., ఎం. బి. సి. ఎం., గారిచే వృక్షశాస్త్ర, జంతుశాస్త్ర సంబంధమైన విషయములన్నియు వ్రాయఁబడినవి. వెల 1-8-0. చందాదారులకు 1-0-0. మేనేజరు, విజ్ఞానచంద్రిక, చింతాద్రిపేట, మద్రాసు.

బాబు కృష్ణకుమారమిత్రుల పుత్రీరత్నమగు శ్రీమతి స్వర్ణకుమారిదేవివంటి యాంగ్లేయభాషా నాగరికతలఁ బడసిన వంగదేశ విదుషీమణులు వంగదేశ భాషాపత్రికలకు సంపాదకులును, లేఖరులు నయి బహువిధములఁ బ్రోత్సాహపరచుచుండుటవలన, నా దేశముత్వరలో నభివృద్ధిఁగాంచుననుటకు సందేహము లేదు. వంగదేశభాషా పత్రికలలో నొక్కటైనను బ్రోత్సాహ భంగమునకుఁ బాల్పడి, తుదముట్టినది కానరాదు. 20,000 మంది చందాదారులను, గల పత్రిక లచ్చటఁ గలవను మాటయే వంగదేశీయుల పత్రికాభిమానమును వేనోళ్ళ వక్కాణించుచున్నవి.

పంజాబు పశ్చిమోత్తర దేశములలో నచ్చటి విద్యాధికుల భాషాభిమానమునుబట్టియుఁ, బాఠకగణ ప్రోత్సాహబలమును బట్టియు, లాహోరు పట్టణమునఁ బ్రతిదినమును వెలువడు పైసా అఖ్బారను ఉరుదూ పత్రిక 20,000 మంది చందాదారులను గలిగి యున్నది.

[redacted]హారాష్ట్ర దేశమున దేశభాషాభిమానులగు తిలకు, సర్ జస్టిస్ చందావార్కరు, ఆనరేబిల్ గోఖలే, డాక్టరు భండార్కరు మొదలగు మహామహు[redacted]వారపత్రికలు, వార పత్రికలు మహారాష్ట్ర భాషలోఁ బయలుదేఱినవి. వానిలోఁ గేసరిపత్రిక రమారమి 20,000-టికిఁ దక్కువ కాని చందాదారులను గలిగి, యవిచ్ఛిన్నముగఁ బ్రచారమును గాంచుచు బత్రికాధిపతులును బాఠక వర్గమును గోరు ఫలముల నొసఁగి దినదిన ప్రవర్ధమానమగుచున్నది.

గుజరాతి దైనికభాషాపత్రికలారుఁ ఒకబొంబాయి పట్టణమున జయప్రదముగ జరుగుచు, ననేకవిధముల జనుల ప్రోత్సాహమును గాంచుచుండుట విద్యా భాషాభిమానములకు, గౌరవనీయులు నగు పారసీ గుజరాతి ప్రముఖుల మహిమావిశేష మనవలసినది.

ఇట్లు భారతదేశమున వంగ పాంచాల ఘూర్జర మహారాష్ట్ర రాష్ట్రములలోని పండితులయు పామరులయు దేశభాషాభిమాన ప్రాముఖ్యతనుబట్టి, యాంగ్లేయ సత్ప్రభువులు మనదేశోన్నతికొఱకు మనకుఁ బ్రసాదించిన స్వాతంత్ర్యములలో ముఖ్యమైనట్టి పత్రికా నిర్వాహణమువలన నాదేశములు వృద్ధిని గాంచుచున్నవి.

దాదాపు రెండుకోట్ల జనసంఖ్యఁ గలిగిన మన యాంధ్రదేశమున మొట్టమొదటఁ బ్రచారమునకు వచ్చిన పురుషార్థప్రదాయని యను మాసపత్రిక మ-రా-రా-శ్రీ, రంగనాయకులు నాయుడుగారి ప్రయత్నాతిశయమువలన బందరు పట్టణమునఁ జన్మించి కొంతకాలమువరకు జనుల పోషణను సన్మానమును బడసి నామావశిష్ట మయ్యెను. తరువాత దేశభాషాభిమాన పరిపూర్ణులును, సంఘసంస్కరణ మూలకర్తలు నగు బ్రహ్మశ్రీ రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు వివేకవర్ధనీ యను పేర నొకపత్రికను రాజమహేంద్రవర పురమున స్థాపించి, కొంతకాలము పత్రికలకుఁ గొఱంతపడి యుండిన మన యాంధ్రదేశమున, శుష్కించి యుండిన యస్మద్దేశీయుల హృదయక్షేత్రములను హాస్యభక్తి రస ప్రవాహముచేఁ గొంతవఱకు ఫలవంతముచేసి, యితరులకు మార్గదర్శకు లైరి. బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నశర్మగారి యాంధ్రభాషా సంజీవనీ పత్రిక, గతప్రాణమై యున్న పత్రికాలోకమునకుఁ బునర్జీవము నొసఁగి యాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రమై, కీర్తిశేష మయ్యెను. తరువాత నెన్నియొ యాంధ్రపత్రికలు పుట్టినవి, యెన్నియొ గిట్టినవి. ప్రస్తుతము మనదేశము

పదార్థవిజ్ఞానశాస్త్రము:—(Physics) రైలుబండి, టెలిగ్రాం, టెలిఫోన్, గ్రామోఫోన్, గిల్టుచేయుట, విద్యుద్దీపములు మొదలయిన వాని రహస్యము ఈగ్రంథమువలన తెలియఁగలదు. వెల 1-5-0, చందాదారులకు 0-14-0. మేనేజరు, విజ్ఞానచంద్రిక, చింతాద్రిపేట, మద్రాసు.

నందున్న యాంధ్రపత్రికల వివరము:—

దైనికపత్రిక:— దేశాభిమాని

ద్వైవారపత్రికలు — ఆంధ్రప్రకాశిక, శశిలేఖ.

వారపత్రికలు — కృష్ణాపత్రిక, దేశాభిమాని, ఆంధ్ర కేసరి, ఆకాశవాణి, భారతమాత, రవి, ఆంధ్రభారతి.

పాక్షికపత్రికలు:— ఆర్యవైశ్య, వైశ్య, సామ్రాజ్య ప్రదాయిని, కల్పవల్లి.

మాసపత్రికలు:— సరస్వతి, మనోరమ, సావిత్రి, ప్రబోధిని, హిందూసుందరి, ప్రథమపాఠశాలపత్రిక, వసుంధర వ్యవసాయము, ఆర్యమతబోధిని, ఈశ్వరవాది, స్వధర్మ ప్రకాశిని.

పేరున కిన్నిపత్రిక లున్నను, వీనిలో వేయికంటె నెక్కుడుమంది చందాదారులఁగల పత్రికయొక్కటి యును గానరాదను టెంతయు శోచనీయ మైనది. విద్యాధికులు స్వదేశ భాషాభిమానమును మాని, స్వభాషా పత్రికలయెడఁ దిరస్కారభావమును జూపుటఁబట్టియుఁ దక్కినవారు తమచేయిఁజూచి, పోషించుటకు వెనుకదీయుటఁబట్టియు, మనదేశమున 10-వేలు చందాదారులుగల దైనికపత్రిక లెన్నియొ మూలమూల వ్యాపించి, తక్కిన యన్నిరాష్ట్రముల కంటె నెక్కుడు నభివృద్ధిని గలుగఁజేయవలసిన దానికి మాఱుగ, దినదినమును క్షీణభావమును వహించుచు, నశించుచున్నవి. పత్రికాధిపతులు, దమదేశమున కెంతయొ మేలుచేయవలయునను కొండంత యాశతో వ్రయప్రయాసములకోర్చి ప్రచురించుచున్న పత్రికల బీదతనమును జూచి, కనికరించి, మన యాంధ్రులు ధనమును వృష్టి కురిపించిన, రూపారేఖావిలాసముల నన్యభాషాపత్రికల నతిక్రమించి, విద్యను గోరువారికి విద్యను, వినోదములఁ గోరువారికి వినోదమును, వార్తల నపేక్షించువారికి వార్తాప్రపంచమును, ధనము గోరువారికి ధనమును, ధర్మాతురు లైనవారికి ధర్మము నొసఁగుచు, సర్వజన హృదయరంజకముగ వెలసి దేశము నుద్ధరించును. అట్లు చేయక ప్రస్తుత హీనస్థితినే పడవేసి యుంచిన నవి దినదినమును గృశించి నశించును. వాని యవసానముతో మనస్థితియు నధోగతిఁ జెందును. కావున

ఆంధ్రదేశబాంధవులార! బ్రహ్మ

మీ యాంధ్రపత్రికలను బోషించి, వాని దీన భావముఁ బోఁగొట్టి, దేశము నుద్ధరింపుఁడు, ఈ మాతను సత్కరించి, యామె దీనజనులును,

సుగుణవారు పత్రికలు

రసాయనశాస్త్రము:—(Chemistry) ఇంగ్లీషులోని మిక్కిలి గొప్పశాస్త్రము. తెలుగునందు పండు వొలిచి చేతిలోఁ బెట్టినట్లు వ్రాయఁబడినది. వెల 1-4-0, చందాదారులకు 0-18-0. మేనేజరు, విజ్ఞానచంద్రిక, చింతాద్రిపేట, మద్రాసు.